పోరాటాలకు పునరంకితం కండి
-సిపిఐ సీనియర్ నేత పువ్వాడ



www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 02 | మే | 2025
పేజీలు 8

# వాడవాడలా అరుణ పతాక రెపరెపలు





-ఘనంగా 139వ మేడే
-శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు
- కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు పారిశ్రామిక వాడల్లో ఘనంగా మేడే
-ఏదులాపురంలో భారీ ర్యాలీ..
ఎరుపెక్కిన కామంచికల్





**అరుణ పతాకం వాడ వాడలా రెపరెపలాడింది.** 139వ మేడేను పురస్కరించుకుని కార్మిక వాడలు అరుణ వర్ణాన్ని పులుముకున్నాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా గురువారం మేడేను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి, సిపిఐ పతాకాలను ఆవిష్కరించి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ, ఏఐటియుసి నేతలు పిలుపునిచ్చారు. కొందరి చేతుల్లో పోగుబడుతున్న ఆర్థిక సంపద దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారనుందని హెచ్చరించారు. అభివృద్ధి అంటే అట్టడుగు వర్గాల జీవన స్థితి గతులను మెరుగు పర్చాలి కానీ అభివృద్ధి పేరుతో కొందరిని ఆర్థిక అందలాలు ఎక్కించడం కాదన్నారు. శ్రమజీవుల సంక్షేమాన్ని వదిలి సంపన్న, కార్పొరేట్ వర్గాల కొమ్ము కాస్తున్నారని ఇందుకు తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదని హెచ్చరించారు. కొత్తగూడెం, పాల్వంచ పారిశ్రామిక ప్రాంతాల్లో సింగరేణి గనుల్లో ఇల్లందు, సత్తుపల్లిలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఖమ్మంజిల్లా ఏదులాపురంలో మేడేను పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. కామంచికల్‌లో జరిగిన ప్రదర్శన, బహిరంగ సభతో గ్రామం ఎరుపెక్కింది. జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలు భవిష్యత్తు పోరాటాలకు ఊపునిచ్చాయి. -ప్రజాపక్షం/ఖమ్మం

లోపలి పేజీల్లో

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి





-తాలు, తరుగు పేరిట ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు
-రఘునాథపాలెం ఎపిఎంపై చర్యలకు ఆదేశం
-క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. తాలు లేకుండా తేమ శాతం 17కు రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి గ్రామ సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిస్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యాన్ని తీసుకు వచ్చారని అడుగగా ఆర్ఎస్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకు వచ్చామని రైతులు తెలిపి పలు సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. తేమ శాతం తక్కువ వచ్చిన తూకం వేయడం లేదని తాలు పేరున ఆరు నుంచి ఎనిమిది శాతం కోత విధిస్తున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వాతావరణ పరిస్థితి ఎప్పుడు ఏవిధంగా ఉంటుందో తెలియదని అకాల వర్షం వచ్చి చేతికి వచ్చిన పంట నష్టపోతామనే భయం వేస్తుందని తెలిపారు. వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై మిల్లర్లతో పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి ధాన్యం

మిగతా 2లో..



# కమ్యూనిస్టులు బలపడితేనే పేద వర్గాలకు న్యాయం

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
-సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు





**ప్రజాపక్షం/కొత్తగూడె టౌన్ :** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు. చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు పునరంకితం కండి

**ప్రజాపక్షం/ఖమ్మం :** 139వ మేడే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కావాలని సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. అనన్య త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో అనేక హక్కులు సాధించుకున్నామని ప్రతి హక్కు వెనక పోరాటం దాగి ఉందని ఆయన తెలిపారు. 139వ మేడేను పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్ర్యం తర్వాత కార్మికుల పక్షాన నిలబడి పోరాడింది సిపిఐ, ఏఐటియుసి మాత్రమేనన్నారు. ప్రస్తుత పాలకులు సంపన్న వర్గాల సేవలో తరిస్తున్నారని పేదలను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. పేదలు మరింత పేదలవుతున్నారని సంపద కొద్ది మంది చేతుల్లో పోగుబడుతుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కార్మిక హక్కుల సాధన ఎర్ర జెండాతోనే సాధ్యమవుతుందని ఎర్ర జెండా నేతృత్వంలో జరిగే పోరాటాలకు దన్నుగా నిలవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పిల్లి రమేష్,జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు,తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, బోడా వీరన్న, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సేకరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తాలు పేరుతో తరుగు తీస్తే సహించేది లేదని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ సంచులు ఎన్ని ఉన్నాయో వివరాలు ఉంచాలన్నారు. ధాన్యం శుభ్ర పరిచే జల్లెడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన, విధుల్లో నిర్లక్ష్యం వహించిన రఘునాథపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్‌డివో సన్యాసయ్యను కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన మేర గన్నీ సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలని, 24 గంటల్లో మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. హమాలీల సమస్య రాకుండా ముందస్తుగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శివకుమార్, అంజలి, రైతులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

-శ్రమ దోపిడీని ఎర్ర జెండా సహించబోదు : బాగం
-ఎర్రబారిన కామంచికల్
-సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన, బహిరంగ సభ





**ప్రజాపక్షం/ఖమ్మం :** మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఎర్రజెండా నేతృత్వాన మాత్రమే హక్కుల సాధన జరిగిందని భవిష్యత్తులో సైతం ఎర్ర జెండానే ప్రజలకు అండ, దిక్సూచి అని ఆయన తెలిపారు. కామంచికల్‌లో మేడేను పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. కామంచికల్ గ్రామం ఎర్రబారింది. సమీప గ్రామాల నుంచి వచ్చిన సిపిఐ, ఏఐటియుసి కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. కామంచికల్ చుట్టు పక్కల గ్రామాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కామంచికల్‌లో జరిగిన మేడే సభలో హేమంతరావు మాట్లాడుతూ హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఏఐటియుసి ఆధ్వర్యంలో బహుముఖ పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన జరిగిందని హేమంతరావు తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పని గంటల కాలాన్ని తగ్గించమని జరిపిన పోరాటం ప్రపంచ కార్మికులకు ఒక స్ఫూర్తినిచ్చిందని ఆయన తెలిపారు. మారిన సామాజిక పరిస్థితులు, యాంత్రీకరణ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందన్నారు. పాలకులు యాజమాన్యాలకు వత్తాసు పలకడం కార్మిక వర్గాన్ని పట్టించుకోకపోవడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. మోడీ మరో అడుగు ముందుకేసి అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కుల హననానికి పూనుకున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్పొరేట్ సంస్థల యజమానులు శ్రమ కాలాన్ని పెంచుతూ మాట్లాడుతున్న మాటలు పని గంటలను పెంచాలన్న డిమాండ్ వెనక మోడీ ప్రభుత్వంతో పాటు కార్మిక వ్యతిరేక శక్తుల కుయుక్తి దాగి ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో కనిపించని నియంతృత్వం నడుస్తుందని ప్రశ్నించేతత్వాన్ని చంపేయాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఒక పక్క నక్సలిజం నిర్మూలన పేరుతో అడవుల్లో అంతర్గత యుద్దాన్ని ప్రభుత్వమే కొనసాగిస్తుంటే మరో పక్క అర్బన్ నక్సల్స్ పేరుతో ప్రశ్నించే వారిని బంధించాలని చూస్తున్నారని హేమంతరావు తెలిపారు. ఒక పక్క హక్కుల హననం జరుగుతుంటే మరో పక్క పెరుగుతున్న ఆర్థిక అంతరాలు భవిష్యత్తుపై భయాన్ని కలిగిస్తున్నాయన్నారు. కోట్ల రూపాయల సంపద ఒక శాతం పెట్టుబడిదారుల చేతుల్లో పోగుబడిందని ఆయన తెలిపారు. పేదలు మరింత పేదలవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల అవసరాన్ని పేదలు, లౌకిక, ప్రజాస్వామిక వాదులు గుర్తించారని అతి త్వరలోనే యావత్ సమాజం కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించి ఎర్రజెండా నీడన పోరాటాలకు సిద్ధం కాక తప్పదని హేమంతరావు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రత్యేకించి కామంచికల్ పరిసర గ్రామాల్లో పేదల అభ్యున్నతి కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా ఈ ప్రాంతంలో పేదలకు అండ సిపిఐ మాత్రమేనని ఆయన తెలిపారు. సిపిఐని తగ్గించాలని చూసినా,సిపిఐలో పనిచేస్తున్న వారిని ఇబ్బందులు పెట్టాలని చూసినా వారు రాజకీయంగా కనుమరుగైపోయారు తప్ప కమ్యూనిస్టు పార్టీ మాత్రం పురోభివృద్ధి సాధించిందన్న విషయాన్ని గుర్తెరిగి మసలుకుంటే మంచిదని ఆయన తెలిపారు. కాళంగి మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉసికల రవి, సీతారాములు, బొప్పి గాంధీ, షాహీన్, నర్సింహారావు, వేములపల్లి రాధాకృష్ణ, నువ్వుల మోహన్‌రావు, మీరా, దాసరి అశోక్, సురేష్, శారద, బొప్పి నాగేశ్వరరావు, గుండ్ర భరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ఏదులాపురం

- ఎర్రజెండాల రెపరెపల నడుమ ఘనంగా మేడే 139వ వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురం సిపిఐశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 139వ మేడే వేడుకలు ఎర్ర సంద్రాన్ని తలపించాయి. ఇందులో భాగంగా 500 వందల ద్విచక్రవాహనాలు, 30 ఆటోలతో ఎర్రజెండాల రెపరెపల నడుమ శ్రీరామ్‌నగర్ నుంచి ప్రారంభమై వరంగల్‌క్రాస్‌రోడ్, ఆటోనగర్, ఏదులాపురంస్టేజీ, ఆదిత్యనగర్, ఏదులాపురం, తాళ్లేసితండా, సత్యనారాయణపురం, ఇందిరమ్మకాలనీ, నాయుడుపేట, పెద్దతండలో డీజే మ్యూజిక్‌తో అట్టహాసంగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పెద్దతండలో ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా ఆవిష్కరించారు. వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని డిబిఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే అక్కడి ఏఐటీయూసీ ఆటో అడ్డ వద్ద ఏర్పాటు చేసిన పతాకాన్ని మౌలానా ఆవిష్కరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఏఐటీయూసీ సిబ్బంది నూతనంగా గద్దెను ఏర్పాటు చేసుకొని, జిల్లా అధ్యక్షులు అనుముల నరేందర్‌రెడ్డితో ఆవిష్కరణ చేశారు. అనంతరం వరంగల్‌క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన ముగింపులో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, యువజన సంఘం సభ్యులు ఎర్రజెండా పాటకు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఉప్పెనలా కదిలి వచ్చిన కామ్రేడ్స్...కమిట్మెంట్ సాక్షిగా...సిపిఐ పార్టీ తనబలాన్ని మరోమారు నిలబెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐఎఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ బానోత్ రాంకోటి, మండల సమితి సభ్యులు కొనకటి కృష్ణారెడ్డి, గూడా బాబురెడ్డి, వెంపటి సురేందర్, దండి రంగారావు, మామిడి శంకర్‌రెడ్డి, ఘనవపరపు వీరన్న, వెంపటి రాము, మేళ్లచెర్వు వీరబాబు, పొన్నెకంటి రామకృష్ణ, బానోత్ గడ్డా, దేవా, పసుపులేటి లక్ష్మయ్య, ఏఐటీయూసీ నాయకులు రావుల శ్రీను, టేను శ్రీను, బద్దల లింగయ్య, ఆరెంపుల సతీష్, ఏర్పుల బ్రహ్మం, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

**సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/చింతకాని :** కార్మికులు, కర్షకుల హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. మేడే సందర్భంగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో పార్టీ నాయకులు దమ్మాలపాటి శ్రీను జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల మాట్లాడుతూ 8గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి దిక్సూచిగా మారిందని మేడే అమరవీరుల పోరాటం ఫలితంగానే నేడు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పనివిధానం అమలులోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను మార్చి తిరిగి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసే విధానాలను తీసుకువస్తుందన్నారు. సీపీఐ ఎల్లప్పుడూ కార్మిక పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున్ రావు, ఏఐకేఎస్ మండల కార్యదర్శి పదిమల వెంకట నర్సయ్య, నాయకులు దమ్మలపాటి శ్రీనివాస్, కోపెల విజయ్, షేక్ చిన్న జాన్, చాట్ల రమేష్, అరికోట్ల భాస్కర్ , చాట్ల ఎలియా, ఆనందం, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, పంది శేఖర్, పంది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు నిర్మిద్దాం



**ప్రజాపక్షం/చింతకాని :** అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ పార్టీ చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున రావు అన్నారు. మేడే సందర్భంగా చింతకాని సీపీఐ మండలపార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సదర్భంగా జరిగిన సభలో పావులూరి మల్లిఖార్జున రావు జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబించేందుకు కుట్ర పనుప్పుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళలు, పేద మధ్యతరగతి ప్రజల మీద దాడులు పెరిగి ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. మేడే అమరవీరులు సాధించిన 8గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటలు పనిచేయాలని కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, పార్టీ మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు , అబ్బూరి మహేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొల్లి రవి, సింగారపు సత్యనారాయణ, అవులూరి రామిరెడ్డి, జానకిరామ్, చలమల అనిల్, పావులూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటియుసిల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటియుసి సంయుక్తాధ్వర్యంలో సత్తుపల్లిలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో జెండాను దండు ఆదినారాయణ, సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెవిఆర్‌ఒసిలో జెండాను సీనియర్ కార్మికుడు కామ్రేడ్ ఉపేంద్ర చారి, ఏఐటీయూసీ కార్యాలయ స్థలం వద్ద జెండాను నిమ్మటూరు రామకృష్ణ, వెంగళరావు నగర్ కాలనీలో జెండాను రహ్మతుల్లా, ఆర్టీసీ లో మే డే జెండాను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అప్పారావు,ఆటో యూనియన్ వద్ద జెండాను ఆటో యూనియన్ జిల్లా నాయకులు కేశవరావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జెండాను కాగితం వెంకటేశ్వర్లు, కామ్రేడ్ నరేంద్ర, సింగరేణి క్వార్టర్స్ లో మే డే జెండాను కామ్రేడ్ సుధాకర్,సత్తుపల్లి పట్టణంలో జరిగిన మేడే వేడుకలలో జెండాను సత్యనారాయణ ఆవిష్కరించారు. పట్టణంలో సిపిఐ ఏఐటియుసి కిష్టారం ఓసి సిహెచ్ పి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 20 సెంటర్లలో మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ షికాగో నగర అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని, ఆనాటి అమరవీరులు సాధించిన 8 గంటల పని దినం నేడు పాలకులు విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని, కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సుధాకర్, నరసింహారావు, రామకృష్ణ, తడికమళ్ళ యోబు, ధారా భీమయ్య, సూర్య ప్రకాష్ , సుధాకర్, కాయత వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, నరేంద్ర, సురేష్ , కోన వెంకటేశ్వర్లు, జోసఫ్, ఎస్ కె రహ్మతుల్లా, డివిజన్ అధ్యక్షుడు ఎస్కే హమీద్, ఆర్టీసీ నాయకులు అప్పారావు, తిరుపతయ్య, గోపాలరావు, మౌలానా, రాంబాబు, పివిఎన్ రావు, బాలరావు, ఆటో యూనియన్ నా యకులు కేశవరావు, మురళీకృష్ణ, రమేష్, పెయింటింగ్ నాయకులు వసంతరావు, ఆనంద్, రమేష్ , మౌలానా,సత్తార్, ఎస్ కే షఫీ, ఖమ్మంపాడు సత్యనారాయణ, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనలో ఏఐటియుసి పాత్ర మరువలేనిది



**ప్రజాపక్షం/మధిర :** భారతదేశంలో 1920లో ఏఐటియుసి ఆవిర్భావం తర్వాత కార్మిక హక్కుల కోసం శ్రమదోపిడికి వ్యతిరేకంగా అనేక చారిత్రాత్మక పోరాటాలు చేసి కార్మికుల హక్కుల సాధించటంలో ఏఐటియుసి పాత్ర మరువలేనిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలు, పట్టణంలో సిపిఐ, ఏఐటియుసి మండల కమిటీ ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏఐటియుసి కార్యాలయం నందు జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఉన్న కార్మిక వర్గాలు అనుభవిస్తున్న హక్కుల్లో ఏ ఒక్కటి కూడా పోరాటాలు జరగకుండా సాధించుకోలేదని తెలిపారు. నేడు భారతదేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక వ్యతిరేకినని మోడీ ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న తీరుకు నిరసగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మిక సోదరులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్, చావా మురళీ, రామానుజం, శిలువేరు శ్రీను, శేషగిరి, కామేశ్వరరావు, నాగకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి ఊట్ల రామకృష్ణ, మున్సిపల్ వర్కర్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు





**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మే డే సందర్భంగా స్థానిక టిఎస్‌యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధిర ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ ఎ.వినోదరావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య, టిపిఆర్‌టిపి జిల్లా కార్యదర్శి మీరా ఖాన్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా శ్రమ దోపిడి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమదోపికి వ్యతిరేకంగా, వారి హక్కుల సాధనకై పోరాటాలు చేయాలన్నారు. పోరాటాల చిహ్నంగానే మేడేను జరుపుకుంటున్నామని, మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి బి.చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ మల్లరాజు, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రొంపిమళ్ళ గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రొంపిమళ్ళ గ్రామానికి చెందిన శీలం మల్లికార్జున్‌రెడ్డి(33) అనే వ్యక్తి తన ఇంట్లో కూలర్ సంబంధించిన ప్లగ్‌ను పెడుతున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని, గతంలో తండ్రి మృతి చెందడంతో తల్లితో కలిసి నివాసముంటున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాలకులకు బుద్ధి చెప్పాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా జూలూరుపాడు మండలంలో భగత్ సింగ్ కాలనీ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్రుగొండ అడ్డా, పాపకొల్లు ఆటో అడ్డ, గుండె పూడి, వెంగన్నపాలెం, నర్సాపురం, మాచినపేట, కాకర్ల, పాపకొల్లు హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే పతాకాన్ని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేశారు. భగత్ సింగ్ కాలనీలో మే డే పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎస్‌కె. నాగుల్ మీరా, గార్లపాటి వీరభద్రం, ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, చెరుకుమల్ల రాజేశ్వరరావు, వల్ల మల్ల సామేలు, కొండా వీరయ్య, గుడిమెట్ల సీతయ్య, నిమ్మటూరి లచ్చయ్య, దర్శనాల లక్ష్మీ నారాయణ, కొండ వీరయ్య, కిలారు ముత్యాలు, ఎస్‌కె. చాంద్ పాషా, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్, గార్లపాటి శివకృష్ణ, బర్ల బాబురావు, పసుపులేటి పవన్ తాతా నరసింహారావు, కత్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందనలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పదవ తరగతి పరిక్ష ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీసు సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను పోలీసు కమిషనర్ సునీల్‌దత్ అభినందించారు. పది ఫలితాలు విడుదలైన సందర్భంగా పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ పాల్గొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ప్రతిభచాటిన విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణంలో దిక్సూచికగా మారాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. పదవ తరగతిలోని 54 మంది విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించి వారిని తీర్చిదిద్ది నూరుశాతం ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. నిరంతరం విద్యలో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 139వ మేడే వేడుకలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరై జండా ఆవిష్కరించి, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె రహ్మతుల్లా, సిపిఐ నాయకులు నాగరాజు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల వెంకటేశ్వరరావు, ఏసూరి అప్పారావు, నాగ, రాము, వెంకటేశ్వరరావు, శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెవిఆర్ ఓసిలో ఘనంగా మే డే వేడుకలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని జెవిఆర్ ఓసి, పివిఎన్ కాలనీ, మండల పరిధిలోని కిష్టారం ఓసి, సమంత సిహెచ్ పి నందు 139 మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జెవిఆర్ఓసి నందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య అధ్యక్షతన మే డే జెండాను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉపేంద్ర చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడే విశిష్టతను కొనియాడారు. అలాగే మే 20 తారీకు జరగబోవు జాతీయ సమ్మె ను అన్ని కార్మిక వర్గాలను కలుపుకొని విజయవంతం చేయాలని కొనియాడారు. రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలు అన్ని ఏకమై పోరాడి కార్మికుల హక్కులను సాధించాలని తెలిపారు. అదే విధంగా పార్టీలు, యూనియన్లకు అతీతంగా అందరం కలిసి ఏకతాటిపై పోరాడి మన సంస్థలు కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, పిట్ కార్యదర్శి నరసింహారావు,బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్యప్రకాష్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆదినారాయణ, మండల కార్యదర్శి యోబు, కాగిత వెంకటేశ్వర్లు, సురేష్, వీరభద్రు, మోతిలాల్, మధు, మల్లికార్జునరావు, కోన వెంకటేశ్వర్లు, కంటి శ్రీనివాస్, సుధాకర్, నరేందర్, రాంబాబు, శ్రావణ్, రవి ,పాష తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే వేడుకలు



ప్రజాపక్షం/సుజాతనగర్: 139 వ మే డే సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సుజాతనగర్ మెయిన్ సెంటర్, గొల్లగూడెం, నిమ్మలగూడెం, కొమట పల్లి, రాఘవపురం, సింగభూపాలెం, అంజనాపురం, గరీబ్ పేట, నాయ కులగూడెం, జామల తండాతో పాటు పలు గ్రామాలలో మే డే సందర్భంగా సిపిఐ, ఏఐటియుసి జెండా ఆవిష్కరణ చేశారు. ప్రపంచ కార్మికులారా.. ఐక్యత వర్ధిల్లాలి.. అంటూ ప్రధాన సెంటర్లలో ఎర్రజెండాలను చేతపట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం శ్రామికుల శ్రమ దోపిడీ నుండి పోరాడింది ఎర్రజెండా అన్నారు. మే డే సందర్భంగా సుజాతనగర్ మండలంలోని జాఫ్లుతండ గ్రామపంచా యతీలో వివిధ పార్టీల నుండి సిపిఐ పార్టీ లోకి 30 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొదిల శ్రీనివాసరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు, నాయకులు తాళ్లూరి ధర్మారావు, ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, సిపిఐ నాయకులు బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, మేకల వెంకటేష్, కుమారి కృష్ణ, ముక్కెర మురళి, మూడు గణేష్, శ్రీను, దండు సురేష్, దండి నరసింహారావు, భాగం శశికాంత్, ఎట్టి వెంకటేష్, బోడ రమేష్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, అమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

ప్రజాపక్షం/ఆళ్లపల్లి: సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయితీలలో పార్టీ జెండాలు ఆవిష్కరించి మేడే వేడుకలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని తెలిపారు. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొగ్గేలా కృష్ణయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్, పార్టీ మండల నాయకులు దీకొండ మల్లేష్, కసనబోయిన నరేష్, అరేం రామకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు, రమేష్, కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్యమోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం





ప్రజాపక్షం/ మధిర : మధిరలోని ఇండోర్‌స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఎంఇఓ వై.ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సూరంశెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షులు మిరియాల రమణగుప్తలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల దృష్ట్యా జరిగే కబడ్డీ, బ్యాట్మెంటన్ క్రీడా శిక్షణా శిబిరాన్ని విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు, కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, షేక్.బాజి, అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్‌చార్జి చిన్ని షటిల్ బ్యాట్మెంటన్ కోచ్ సునీల, కబడ్డీ కోచ్ ప్రవీణ్‌కుమార్, సీనియర్ పిటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం, పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మే డే 139 వ ఉత్సవాలు గ్రామ గ్రామాన, బస్తీలలో, వాడలలో పెద్ద ఎత్తున జెండా పండుగను నిర్వహించారు. మండలం పట్టణంలో సుమారు 60 మే డే జెండాలను ఎగురవేశారు. గురువారం బొగ్గు ముఠా కార్యాలయం దగ్గర జరిగిన సమావేశంలో జెండా ఆవిష్కరించి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య హాజరై మాట్లాడుతూ 1886 ముందు కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తూ 18 గంటల పని విధానం అమలు చేసేవారని, కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా మార్చేవారని, కనీసం తమ భార్య పిల్లల్ని చూసుకునే భాగ్యం కూడా లేకుండా చేసేవారని, ఈ విధానాలను నిరసిస్తూ కార్మికులు ఐక్యంగా అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేశారని, అనేకమంది ఈ ఆందోళనలో కాల్పుల్లో గాయపడి మరణించారన్నారు. మరణించినటువంటి అమరవీరుల రక్తంతో చెందిన జెండానే మే డే అని అన్నారు. దిగివచ్చిన ప్రభుత్వం కార్మికుల పని గంటలు, డిమాండ్ల ను ప్రభుత్వం అంగీకరించడం జరిగిందని, నాటినుండి మే డే ఫస్ట్ ను కార్మిక దినంగా ప్రపంచ కార్మికుల పండుగగా జరుపుకుంటారని అని వారు అన్నారు. ఈరోజు మేడే కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మిక హక్కుల కోసం ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, పినపాక నియోజకవర్గం కార్యదర్శి ఎస్. పుల్లారెడ్డి , మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్, సోందే కుటుంబరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, వై రామ్ గోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల, కోడిమల సుజాత, మాజీ ఎంపిటిసిలు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు, శ్రీకాకుళం వీరమల్లు ,ఆధర్ల రాములు, భీమరాజు కృష్ణ, వేర్పుల నరేష్, బోసేటి సంపత్, లింగస్వామి, ఎస్ డి ఉమర్, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వంకరాములు, తీగల వెంకన్న, మల్లేష్, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చారి, సతీష్, మంద కోటి, ఐతన బోయిన వెంకన్న,కణితి సత్యనారాయణ, వజ్జ వెంకటేశ్వర్లు, వంగ పాపయ్య, యూనియన్ నాయకులు రామ్ నర్సయ్య, హిమం, ఆదర్ల సురేందర్,ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలు



ప్రజాపక్షం/మణుగూరు: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో 139 వ మేడే వేడుకలు మణుగూరులోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ వై రాంగోపాల్ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని విధానానికి ప్రదర్శన నిర్వహించారని ఆ ప్రదర్శనలో పాల్గొన్న కార్మిక వర్గం పైన పెట్టుబడిదారులు, ప్రభుత్వాలు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని ఆ కాల్పుల్లో కొందరు కార్మికులు మరణించగా మరి కొందరు గాయపడ్డారని కార్మికులందరూ భయభ్రాంతులకు గురి అవుతుండగా ఒక కార్మికుడు తన శరీరంలో రక్తంతో నిండిపోయిన బన్నీను తీసి కార్మికులారా భయపడొద్దు అంటూ ఆ రక్తంతో తడిచిన వస్త్రాన్ని జెండా గా ఎగురవేశాడని ఆ జెండా ఏ కార్మిక వర్గానికి హక్కులు సాధించే ఎర్రజెండాగా మారిందని అన్నారు. కార్మికులకు వేతనాల పెంపు, హాస్పటల్ సౌకర్యం, క్వార్టర్ సౌకర్యం, హాస్పటల్ ల ఏర్పాటు, స్కూల్స్ ఏర్పాటు, ఎల్ టి సి,ఎల్ ఎల్ టి సి పని స్థలాల్లో రక్షణ, రఘునాధ రెడ్డి అవార్డు, వేతన ఒప్పందాలు, సిఎంపీఫ్, పెన్షన్ కార్మికులకు లాభాల్లో వాటా మరెన్నో హక్కులు సింగరేణి కార్మికులకు ఏఐటియూసి సాధించి పెట్టిందని అన్నారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ జి పుల్లారావు, ఆఫీస్ బ్రదర్స్, ఆవుల నాగరాజు, గోలి గంగాధర్ రావు, ఆదరణ సురేందర్, శనిగరపు కుమారస్వామి, బి సురేందర్, పిట్ సెక్రటరీలు గుంపెన శ్రీనివాస్ రావు, ఆన్నోటి రవికుమార్, రత్నం శివ, సాయి ప్రకాష్ చారి, శరత్ బాబు, బండారు రవి కుమార్, పద్మావతి, దాట్ల సందీప్, గూడూరు కృష్ణ, ఈమాముద్దీన్, నాగరాజు, నాగుల సతీష్, రామారావు, రవి, సందీప్, వలి, దండు విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





ప్రజాపక్షం/ఆళ్లపల్లి: క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, శరీర ధృఢత్వం కలుగుతుందని ఎంపీడీవో డి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్యలు అన్నారు. మేడే సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్కపురి శేఖర్ స్మారకార్థకంగా రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. అలాగే ఈ క్రీడ ప్రాంగణానికి మల్కపురి శేఖర్ ప్రాంగణంగా నామకరణం చేశామని, గతంలో శేఖర్ క్రికెట్ కెప్టెన్‌గా, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో టోర్నమెంట్లు నిర్వహించారని ఈ రోజు వారు లేకపోవడం ఎంతో బాధాకరమని అందుకే ఆయన జ్ఞాపకార్థంగా ఈ టోర్నమెంట్‌ని నిర్వహిస్తున్నామని వారన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సాధ్యమని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారు తెలిపారు. ఈ రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కి సుమారు 40 టీంలు వచ్చాయని, మొదటి బహుమతి రూ 20వేలు ప్లస్ షీల్డ్, రెండవ బహుమతి రూ 15వేలు ప్లస్ షీల్డ్ , అలాగే బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌లకు షీల్డ్‌లు ఉంటాయని తెలిపారు. అలాగే ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు సహకరించిన వ్యాపారస్తులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రహీం, వ్యాపారస్తులు నరెడ్ల వెంకన్న, గుంతోజు శ్రీనివాస్, వార్డు సభ్యులు రేసు సురేందర్, పార్టీ మండల నాయకులు దీకొండ మల్లేష్, కసనబోయిన నరేష్, అరేం రామకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు, రమేష్, క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్యమోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే

-వాడవాడలా అరుణ పతాకావిష్కరణ
-హక్కులను కాలరాస్తున్న పాలకులు
-పోరాటాలతోనే ప్రజాసమస్యల పరిష్కారం : బాగం















ప్రజాపక్షం/ఖమ్మం : 139వ మేడేను భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ , ఏఐటియుసి నాయకులు ర్యాలీగా తిరుగుతూ అరుణ పతాకాలను ఆవిష్కరించారు. నగరంలోని ఇందిరా నగర్ పర్ణశాల వద్ద గల ఏఐటియుసి, సిపిఐ పైలాన్ వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆవిష్కరించగా ఏఐటియుసి పతాకాన్ని ఏఐటియుసి జాతీయసమితి సభ్యులు బిజి క్లెమెంట్ ఆవిష్కరించారు. టేకులపల్లి డబుల్ బెడ్‌రూం వద్ద బాగం హేమంతరావు, ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నగర్‌లో జరిగిన మేడే వేడుకల్లో అరుణ పతాకాన్ని ఏనుగు గాంధీ ఆవిష్కరించగా, హవేలీ సిపిఐ కార్యాలయం వద్ద ఎస్‌కె జానిమియా ఆవిష్కరించారు. నగర పరిధిలోని కొత్తగూడెంలో సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆవిష్కరించగా నిజాంపేట వద్ద ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఇండస్ట్రీయల్ ఏరియాలో సిపిఐ పతాకాన్ని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ ఆవిష్కరించగా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో శింగు నర్సింహారావు, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు పి. మోహన్‌రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. లెనిన్ నగర్, రమణ గుట్ట ప్రాంతంలో జరిగిన మేడే వేడుకల్లో అరుణ పతాకాలను మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. బస్‌డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో అరుణ పతాకాన్ని బాగం హేమంతరావు ఆవిష్కరించారు. పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్ద అరుణ పతాకాన్ని సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. త్రీటౌన్ ప్రాంతంలో జరిగిన మేడే వేడుకల్లో నూనె శశిధర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించగా వన్‌టౌన్ ప్రాంతంలో పలు చోట్ల మేడే వేడుకలను నిర్వహించారు. మేడే వేడుకలను పురస్కరించుకుని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో పర్ణశాల వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని ఆయన తెలిపారు. శ్రమ దోపిడీ తీరు మారుతుందని ఆయన తెలిపారు. ఒకప్పుడు సంక్షేమానికి ముఖ్యంగా ఉత్పత్తి కారకులైన కార్మికుల సంక్షేమానికి పాలకులు పెద్ద పీట వేసేవారని కానీ దశాబ్ద కాలంగా కార్మికుల సంక్షేమం కోసం లక్ష కోట్లు కేటాయిస్తే కార్పొరేట్ శక్తులకు సంబంధించిన రుణాలను మాఫీ చేయడానికి రూ. 16.50 లక్షల కోట్లు వెచ్చించారని ఆయన తెలిపారు. మోడీ అంటే కార్పొరేట్ శక్తుల చుట్టమని కార్మిక, శ్రమ జీవులకు శత్రువన్నారు. మోడీ తాను ఏది అనుకుంటే అది అమలు జరపడానికి సిద్ధమవుతున్నారని మోడీకి సైతం చెక్ పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. మే 20న జరిగే సార్వత్రిక సమ్మెకు రైతులు, కార్మికులు, యువజన విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు మద్దతు పలికి ప్రభుత్వ ఏకపక్ష విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, ఏసు, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్‌కె సైదా, జాకీరుద్దీన్, బోడా వీరన్న, పిల్లి రమేష్, పలువురు నగర సమితి సభ్యులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



ప్రజాపక్షం/చంద్రుగొండ: సిపిఐ పార్టీ చంద్రుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు సీతాయిగూడెం, దామరచర్ల, బెండాలపాడు, పలు గ్రామాల్లో మేడే దినోత్సవం సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని తెలిపారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే 1న చాలా మంది కార్మికులు పోరాటం చేపట్టారని దానికి మద్దతుగా నాలుగు రోజుల తరువాత షికాగో లోని హే మార్కెట్‌లో చాలా మంది ప్రదర్శన నిర్వహించారని, కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారని, రోజులో కేవలం 8గంటలు మాత్రమే పని వేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్ అని తెలిపారు. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గార్లపాటి రామనాధం, జడ శ్రీను, మండల నాయకులు కీసరి రాఘవులు, మాలయ్య, వెంకటేశ్వర్లు, రాములు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మేడే సందర్భంగా ఏఐటియూసి ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలో సారపాక రాజీవ్‌నగర్ కాలనీలో అంబేద్కర్ సెంటర్, సిపిఐ ఆఫీస్ ముందు, సారపాక ప్రధాన కూడలి బస్టాండ్ సెంటర్, లక్ష్మీపురం గ్రామంలోని ఫీమాకెమ్ ఏఐటియూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను వాడ వాడలా ఎర్ర జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి సింగంనేని ప్రసాద్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, ఫీమాకెమ్ ఏఐటియూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యదర్శి బర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంటల పని దినం, కార్మిక చట్టాలు, పనికి తగిన వేతనం, యూనియన్స్ ఏర్పాటు లాంటి ఎన్నో హక్కుల కోసం పోరాడిన జెండా ఎర్రజెండా అని అన్నారు. అమెరికా దేశం చికాగోలో పుట్టిన మేడే ఉద్యమ స్ఫూర్తి ప్రపంచానికే దిక్కు చూసిగా ఏర్పడిందని, ఏఐటియూసి 1920లో ఏర్పాటు చేసి దేశంలో అనేక కార్మిక ఉద్యమాలు చేసి హక్కుల సాధించిన చరిత్ర ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి మండల అధ్యక్షులు సాజిద్, నాయకులు స్వామిగౌడ్, జహీర్, కోటమర్తి శ్రీనివాస్, నవీన్, సద్దాం, గంటా నరసింహారావు, సీత, శివ, లక్ష్మి , వెంకట్రావ్, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం



ప్రజాపక్షం/కారేపల్లి: పాలకవర్గాల దమనకాండతో చికాగో కార్మిక వర్గం చిందించిన రక్తం, విధించిన ఉరిశిక్షను సైతం లెక్క చేయకుండా పోరాడి సాధించిన ఎనిమిది గంటలకు పని దినంనీ కాపాడుకోవడం కోసం వారిచ్చిన స్ఫూర్తితో పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వి రాకేష్, గుగులోతు తేజనాయక్ పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో కారేపల్లి, టేకులగూడెం, తొడితలగూడెం, పంతులునాయక్ తండ, పోలంపల్లి, మాదారం, ఉసిరికాయపల్లి, చిన్నమనంపల్లి గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జెండాలను ఆవిష్కరింఆరు. అనంతరం వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వర్గం ఎలాంటి సామాజిక భద్రత లేదని మరోపక్క కార్పొరేట్ శక్తులకు 15లక్షల కోట్ల రాయితీలుగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగిస్తున్నారని విదేశీ పెట్టుబడులకు గేట్లు బార్ల తెరిసారని వారు విమర్శించారు. మరో పక్క పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలుపై కోత విధిస్తున్నారని వారు విమర్శించారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ టియుసిఐ మండల నాయకులు బిక్కసాని భాస్కర్, వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు, పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు, రంగ్యా, వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీను, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



ప్రజాపక్షం/కామేపల్లి: మేడేను పురస్కరించుకొని మండల కేంద్రమైన కామేపల్లితో పాటు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో, సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే పతాకాలను ఎగురవేసి, మేడే వేడుకల విశిష్టతను వివరించారు. అదే విధంగా సిపిఎం, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి, సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎన్‌వి రాకేష్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి



**-మే నాలుగున నీట్ పరీక్ష నిర్వహణ**
**-ఆరు పరీక్షా కేంద్రాల ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వైద్య కళాశాలలో ప్రవేశాల నిమిత్తం మే నాలుగున జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నీట్ యుజి ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే నాలుగున మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్షకు 2739 మంది విద్యార్థులు హాజరవుతారని వారి కోసం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్త వహించాలని, సిసి టివి మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. మే నాలుగున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని మధ్యాహ్నం 1.30తర్వాత గేటు మూసివేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు ప్రింట్ అవుట్ తీసుకుని పరీక్షాకేంద్రాలకు రావాలని తెలిపారు. అడ్మిట్ కార్డు లేకుండా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని కలెక్టర్ తెలిపారు. పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డు కలెక్ట్ చేసుకుంటారని అభ్యర్థులు రెండు కాపీలు తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు https://neet.nta.nic.in పోర్టల్ నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అడ్మిన్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, పోస్టుకార్డు సైజు ఫోటో, ఫోటో తో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్, పాన్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్టు) తప్పనిసరిగా తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్‌లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూ, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్ వేసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 పరీక్షా కేంద్రం గేటు మూసివేస్తారని ఆ తర్వాత ఎవరిని లోపలికి అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు





**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** కార్మికుల దినోత్సవం (మేడే) వేడుకలను రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గురువారం 139వ మేడేను పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించి అరుణ పతాకాలను ఆవిష్కరించారు. వి. వెంకటాయపాలెం గ్రామంలో మేడే సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని గ్రామశాఖ కార్యదర్శి రావెళ్ల సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు కాలరాస్తున్నారని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులను హరించివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంపటి కృష్ణమోహన్, గరిడి రాంబాబు, రాపర్తి రాజా, శివరామకృష్ణ, రావెళ్ల వాసు, పోతగాని గోపాలరావు, తాళ్లూరి నాగ, కుంచం లింగయ్య, పుల్‌సింగ్, బానోత్ రవి, నర్సింహా, నాథం, శ్రీరామనేని రంగారావు, ప్రశాంత్, తాళ్లూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు. మేడే సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చునని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులపై పోరాటాలు సాగించాలన్నారు. పని గంటల విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించిన సందర్భంగా మేడే వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రాంగణ నియామకాల్లో ఎస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రముఖ కంపెనీ ఎక్స్‌ఎల్‌ఆర్ సొల్యూషన్స్ వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఎస్‌బిఐటి కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ గురువారం తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులు విలువలతో కూడిన క్రమశిక్షణతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగా నడుపుతున్న ఎక్స్‌ఎల్‌ఆర్ సొల్యూషన్స్ ఫుల్ స్టాక్ డెవలపర్, క్వాలిటీ అస్యూరెన్స్‌కు సంబంధించిన ఉద్యోగాల కోసం ఎంపికలు నిర్వహించారని ఆమె తెలిపారు. వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కర్షన్స్ ద్వారా ఎంపికలు నిర్వహించగా ఈసిఈ, సిఎస్ఈకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వారికి రెండు నెలలు శిక్షణ అందిస్తారని తదనంతరం వార్షికాదాయం మూడు లక్షల నుంచి ఆరు లక్షల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌కు అంతర్జాతీయంగా ఆదరణ ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ క్వాలిటీ టెస్టింగ్‌లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చునని రాజ్‌కుమార్ తెలిపారు. సిఎస్ఈ నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్స్‌గా, ఈసిఈ నుండి ఐదుగురు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్లుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్‌ఎల్‌ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్, హెచ్‌ఆర్ శిల్ప, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, టిపిఓ సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట సిపిఐ, ఎఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎఐటియుసి కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని సయ్యద్ మియాజాని భవన్ వద్ద ఎఐటియుసి జెండాను ఆవిష్కరించి సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్, ప్రధాన కూడళ్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోపలు గ్రామాల్లో ఎఐటియుసి జెండాలను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే అమెరికాలోని చికాగోలో ఆవిర్భవించిందని, ఎన్నో కష్టాలు, కన్నీళ్లను అనుభవించిన కార్మికుల రక్తం నుండి పుట్టిందని, ఇప్పటికి 139 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు. నేటి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సయ్యద్ జైన్లావుద్దీన్, టౌన్ సెక్రటరీ నూకవరపు విజయ్‌కాంత్, ఎఐటియుసి మండల కార్యదర్శి పటాన్‌జలాల్, రాష్ట్ర సమితి సభ్యులు అబ్బాస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, ఎఐటియుసి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. డిపో వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బిజి క్లెమెంట్, తోట రామాంజనేయులు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బొల్లికొండ వెంకన్న, మోహన్‌రావు, వీరన్న, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిఎస్ రావు, పిల్లి రమేష్, జిల్లా నాయకులు జి. లక్ష్మ య్య, జెకె కుమార్, బేతంపూడి బుచ్చిబాబు, దామర్ల లాజర్, ఏపిరావు, డిఎస్‌రావు, విజయ్ కుమార్, ఎన్‌వి నారాయణ, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**ప్లంబింగ్ అండ్ శానిటరి వర్కర్స్ యూనయన్ ఆధ్వర్యంలో..**

తెలంగాణ ప్లంబింగ్ అండ్ శానిటరి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మంజెడ్పి సెంటర్‌లో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఏఐటియుసి పతాకాన్ని శింగు నర్సింహారావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, రావి శివరామకృష్ణ, యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. గోపి, నాయకులు దేవా శ్రీను, ఈశ్వరపు వెంకన్న, మల్లేష్, కృష్ణ, నాగేశ్వరరావు, నాగరాజు, యాదగిరి, ఉపేందర్, యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. గురువారం 139వ మేడేను పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని 14, 15 డివిజన్ కొత్తగూడెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు కాలరాస్తున్నారని తెలిపారు. పని గంటల విధానానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని మేడేగా జరుపుకుంటారని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన పాలకులు వారి హక్కులను హరించివేస్తున్నారన్నారు. పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రామనాథం, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం, ధంసలాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, ఎస్‌కె మీరా, బుడిగ వెంకన్న, కర్రి హుస్సేన్, చాగంటి వెంకటనర్సయ్య, చింతకాయల లక్ష్మి నారాయణ, ఎస్‌కె పకీర్, రావుల సంజీవరావు, పొట్ట ప్రసాద్, బుడిగ ఉపేందర్, పగడాల శ్రీను పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** దమ్మపేట మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహించారు. అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో వేడుకలను నిర్వహించి పలు గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. అనంతరం నాగువల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేసవి క్రీడా శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం చలమప్పగూడెం, కొమ్మగూడెం గ్రామాల్లో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. గణేష్‌పాడు వద్ద జరుగుతున్న బిటి రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. చలమప్పగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న మాజీ సర్పంచ్‌లు నారబోయిన నర్సింహారావు, బండారి సురేష్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.